# దక్షిణ అమెరికా

1. దక్షిణ అమెరికా ఎక్కువ భాగం ఏ ఉష్ణోగ్రతా మండలంలో ఉంది?
జ. అత్యుష్ణ మండలం

2. దక్షిణ అమెరికా ఉత్తర భాగం మీదుగా వెళుతున్న ప్రధాన అక్షాంశం?
జ. భూమధ్యరేఖ

3. 'లాటిన్ అమెరికా' అంటే?
జ. దక్షిణ అమెరికా, మధ్య అమెరికా, మెక్సికో

4. దక్షిణ అమెరికాలోని ప్రధాన భాషలకు మూలమైన భాష?
జ. లాటిన్

5. దక్షిణ అమెరికా ఏ ఆకారంలో ఉంటుంది?
జ. త్రిభుజం, ఆకు

6. దక్షిణ అమెరికా ఉనికి?
జ. 12° ఉత్తర అక్షాంశం – 55° దక్షిణ అక్షాంశం

7. దక్షిణ అమెరికా ఏ సముద్రాల మధ్య ఉంది?
జ. పసిఫిక్, అట్లాంటిక్

8. ప్రపంచంలోని పర్వతశ్రేణుల్లో మిక్కిలి పొడవైన పర్వతశ్రేణులు?
జ. ఆండిస్ పర్వతశ్రేణులు

9. ప్రపంచంలోని నదుల్లో నీటి పరిమాణంలో పెద్ద నది?
జ. అమెజాన్

10. అమెజాన్ నది ఎక్కడ పుడుతుంది? ఏ సముద్రంలో కలుస్తుంది?
జ. ఆండిస్ పర్వతాలు, అట్లాంటిక్ మహాసముద్రం

11. ప్రపంచంలో ఎత్తైన జలపాతం ఏ దేశంలో ఉంది?
జ. ఏంజెల్ జలపాతం, వెనిజులా

12. అటకామా ఎడారి ఎక్కడ విస్తరించి ఉంది?
జ. దక్షిణ పెరూ, ఉత్తర చిలీ

SAKSHI

13. ఆండిస్ పర్వతాలకు తూర్పుగా ఉన్న ఎడారి?

జ. పెటగోనియా

14. 'సూర్యుని అనుసరించి వర్షం' (Rain follows the sun) అనే లోకోక్తి ఏ ఖండానికి వర్తిస్తుంది?

జ. దక్షిణ అమెరికా

15. అమెజాన్ పరివాహ ప్రాంతం ఏ చెట్లకు ప్రసిద్ధి చెందింది?

జ. రబ్బరు

16. ఈ ఆకులను తేయాకు వలె ఉపయోగిస్తారు?

జ. యెర్బా

17. తోళ్లను పదును చేయడానికి ఉపయోగించే పదార్థాలు ఏ చెట్ల నుంచి వస్తాయి?

జ. క్యుబ్రెకో

18. దక్షిణ అమెరికా ఖండాన్ని 'పక్షి ఖండం'గా పిలవడానికి కారణం?

జ. దాదాపు 1500 జాతుల రంగు రంగు పక్షులు ఉంటాయి

19. పర్వత ప్రాంతంలో బరువులు మోయడానికి ఉపయోగపడే జంతువులు?

జ. లామా

20. దక్షిణ అమెరికా జనసాంద్రత?

జ. 13

21. దక్షిణ అమెరికాలోని మిశ్రమ జాతుల్లో ఏ జాతివారు ఎక్కువ?

జ. మెస్టిజో

22. ప్రపంచంలో కాఫీ ఉత్పత్తిలోను, ఎగుమతిలోను ప్రముఖ స్థానంలో ఉన్న దేశం?

జ. బ్రెజిల్

23. దక్షిణ అమెరికాలో అత్యధిక ఖనిజ తైల నిక్షేపాలు ఉన్న దేశం?

జ. వెనిజులా

24. ప్రపంచంలోని తగరం ఉత్పత్తిలో రెండో స్థానంలో ఉన్న దేశం?

జ. బొలీవియా

25. ప్రపంచంలోని ఎత్తైన రైలు మార్గాలు ఏ దేశంలోని ఆండిస్ పర్వతాల మీదుగా వెళుతున్నాయి?

జ. చిలీ

26. దక్షిణ అమెరికాలో నౌకాయానానికి అనుకూలంగా ఉన్న నదులు?

జ. అమెజాన్, లాప్లాటా

27. దక్షిణ అమెరికాలో ప్రధాన రాగి ఉత్పత్తి ప్రాంతం?

జ. చిలీ

28. ఆర్మాడిల్లో, పుమా అనే వింత జీవులు ఏ ఖండంలో ఉంటాయి?

జ. దక్షిణ అమెరికా

29. అమెజాన్ నదీ ప్రాంతంలో ఏ రకమైన శీతోష్ణస్థితి ఉంటుంది?

జ. భూమధ్యరేఖా శీతోష్ణస్థితి

30. దక్షిణ అమెరికాలో పత్తిని ఎక్కువగా పండిస్తున్న దేశం?

జ. బ్రెజిల్

SAKSHI